విద్యార్థులకుమె టీరియల్‌అం దజేస్తున్నఅద నపుకలె క్టర్

అన్నింటికీ చదువే మూలం

- అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

గద్వాల, ఫిబ్రవరి 2: జీవితంలో ఏది సాధించాలన్నా చదువే ముఖ్యమని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు శుక్రవారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్థిక వెనుకబాటుతనం చదువుకు అడ్డుకాదన్నారు. పట్టుదలతో చదివి పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు బెడ్‌షీట్లు, స్కూల్‌బ్యాగులు, ఆల్ ఇన్ వన్ బుక్స్, యూనిఫామ్స్, స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో అధికారులు శ్వేతా ప్రియదర్శిని, ప్రమీల, సుధీర్, సుజాత, శేఖర్, సైక్రియాటిస్ట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ ఎంతో అవసరం

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 2 మహిళలు ఆర్థికంగా ఎదగడానికి నైపుణ్య శిక్షణ ఎంతో ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అక్షయ హోటల్‌లో సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సమన్వయంతో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో మహిళలకు నైపుణ్య శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు ప్రియాంక, యాదగిరి, నర్సింహులు, అనిమిరెడ్డి, నాగదుర్గ పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం

బుర్రవీణ కళాకారుడిని సన్మానిస్తున్న నాయకులు

గద్వాల, ఫిబ్రవరి 2: జిల్లా కేంద్రంలోని టీఎన్జీభవనంలో శుక్రవారం హోలియదాసరి సంఘం ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బుర్రవీణ కళాకారుడు దాసరి నార కొండప్పకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు సాయిసాకేత్‌రెడ్డి హాజరై నార కొండప్పను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న కళను బతికిస్తున్న నారప్పను కేంద్రం గుర్తించి అవార్డు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హోలియదాసరి సంఘం, బీఆర్ఎస్ నాయకులు కురుమన్న, జగదీశ్వర్ రెడ్డి, వేణు, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితేనే మంచి ఫలితాలు

- డీఈవో గోవిందరాజులు

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 2: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని డీఈవో గోవిందరాజులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ముందుగా పదో తరగతి విద్యార్థుల యాక్షన్‌ప్లాన్, వార్షిక పరీక్షల సన్నద్ధత తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు సిలబస్ సకాలంలో పూర్తిచేసి రివిజన్‌తోపాటు వారాంతపు పరీక్షలను నిర్వహించాలన్నారు. వార్షిక పరీక్షలకు సిద్ధం చేసి వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డీఈవోను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి

ధరూరు, ఫిబ్రవరి 2 : మతసామరస్యానికి ప్రతీక జంగిల్‌సాబ్ ఉర్సు అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి అన్నారు. మండలంలోని నీలహళ్లి గ్రామంలోని జంగిల్ సాబ్ దర్గా ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఆయన దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ నాగర్‌దొడ్డి వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ సరోజాఈరన్న, కౌన్సిలర్ నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆరాధనోత్సవాలకు అంకురార్పణ

అయిజ, ఫిబ్రవరి 2 : గోపాలదాసుల వారి ఆరాధనోత్సవాలకు వేద పండితుల మంత్రఘోష నడుమ అంకురార్పణ చేశారు. శుక్రవారం మండలంలోని ఉత్తనూరు గ్రామంలోని గోపాలదాసుల పూజా మందిరంలో ఆరాధనోత్సవాల్లో భాగంగా మూడువందల ఏండ్ల కిందటి గోపాలదాసుల వారు స్వహస్తాలతో పూజించిన విగ్రహాలను అభిషేకించి పూజించారు. అనంతరం పవమాన హోమం, పూర్వారాధన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

నేడు మధ్యారాధన, ధన్వంతరి హోమం..

ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం గోపాలదాసుల వారికి ధన్వంతరి హోమం, మధ్యారాధన, రథోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం గోపాలదాసుల వారి చిత్రపటాన్ని రథంపై ఆశీనులను చేసి గ్రామంలోని పురవీధుల గుండా భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించనున్నారు.

సర్పంచులకు సన్మానం

ఉండవెల్లి, ఫిబ్రవరి 2 : మండలంకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బీసమ్మ, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచులను శాలువా, పూలమాలతో సన్మనించారు. కార్యక్రమంలో ఎంపీవో పద్మావతి, వైస్ ఎంపీపీ దేవన్న. సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588. NT-319806

PLOT FOR SALE

★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588. NT-319807

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794

మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలి

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి
- పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి : కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

కొత్తకోట, ఫిబ్రవరి 2: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ సుకేశిని అధ్యక్షతన 2024-25 సంవత్సరానికి గానూ అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి గానూ రూ. 9.13కోట్ల అంచనా బడ్జెట్‌ను మున్సిపల్ ఆమోదించింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలు నిర్ణీత కాలంలో పరిష్కారమవుతాయన్నారు. నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవడంతో పాటు శానిటేషన్ పనులు సకాలంలో సక్రమంగా చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. మదనాపురం రోడ్డు విస్తరణ పనుల ప్రక్రియ ప్రారంభించాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. అధికారులు సకాలంలో పన్నులు వసూలు చేసి మున్సిపల్ ఆదాయంపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదుపై అధికారులను కలెక్టర్ అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తకోటలో 30 పడకలకు బదులుగా 50 పడకల దవాఖాన ఏ ర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములుయాదవ్, పద్మా అయ్యన్న, తిరుపతయ్య, ఖాజా మైనుద్దీన్, జగన్మోహన్‌రెడ్డి, మహేశ్వరి, నాగన్నసాగర్, కోఆప్షన్ సభ్యులు మిషేక్, సుజాత, వహీద్, వసీం పాల్గొన్నారు.

రాయడంలో నైపుణ్యం సాధించాలి

విద్యార్థులు రాయడంలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఆయన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి చదవడంతో పాటు రాయడంలో నైపుణ్యం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం, పదో తరగతి విద్యార్థుల రివిజన్ టెస్టు మార్కులను పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరి శీలించారు. ఆయన వెంట ఎంఈవో కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయురాలు నిర్మాలదేవి తదితరులు ఉన్నారు.

కొత్తకోట: కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్నఎమ్మెల్యేమ ధుసూదన్‌రెడ్డి

నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలి

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 2: గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని సోలీపూర్ గ్రామాన్ని ఆయన సందర్శించి గ్రామ పంచాయతీ కార్యాలయం, నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలోని మొక్కలకు ఉదయం, సాయంత్రం నీరుపట్టి వచ్చే హరిత హారం కార్యక్రమానికి సిద్ధం చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు నిరంతరం గ్రామాలను సందర్శిస్తూ గ్రామ పాలనను సక్రమంగా నిర్వహించాలన్నారు.

పేదలకు ఆసరాగా ‘ఉపాధిహామీ’

- కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

వనపర్తి, ఫిబ్రవరి 2: పేదలకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆసరాగా నిలిచిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉపాధి హామీ పథకం ఆవిర్భావ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్డీవో నర్సింహులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, ఫిబ్రవరి 2 : ఉపాధి హామీ పథకం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పల వన నర్సరీలో ఉపాధి హామీ కూలీలతో కలిసి ఎంపీడీవో సాయిప్రకాశ్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఈసీ అశోక్, టీఏ భాస్కర్, కార్యదర్శి తులసికుమార్, ఎఫ్ఏ తిమ్మప్ప పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు సన్మానం

అయిజ, ఫిబ్రవరి 2 : ఉపాధి హామీ పథకంలో వందరోజులు పనిచేసిన కూలీలను శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాయిప్రకాశ్ సన్మానించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుందర్‌రాజు, ఏపీవో శరత్‌కుమార్ పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, ఫిబ్రవరి 2 : ఉపాధిహామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో హుస్సేనప్ప, ఏపీవో నరేందర్, పీఆర్ ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఫిబ్రవరి 2 : మండలంలోని పాల్వాయి గ్రామంలో ఏపీవో స్వామి అధ్వర్యంలో ఉపాధిహామీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలకు స్వీట్లు పంపిణీ చేసి పనులపై అవగాహన కల్పించారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 2: ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది కేక్ కట్ చేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రుక్కన్నపల్లి గ్రామంలో ఎంపీడీవో విజయ్‌కుమార్ ఉపాధిహామీ కూలీలతో కలిసి ఆవిర్భావ వేడుకలను జరుపుకొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, ఫిబ్రవరి 2: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అఫ్జల్, ఏపీవో సురేశ్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యం ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఫిబ్రవరి 2 : మండలంలోని బస్వాపురం, ఉండవెల్లి గ్రామాల్లో 19వ జాతీయ ఉపాధిహామీ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు డీఆర్డీవో నాగేంద్ర హాజరై ఉపాధిహామీ పనులపై అవగాహన కల్పించారు. అనంతరం కూలీలతో కలిసి హరితహారం వన నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఏపీవో విజయ్‌శంకర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, ఫిబ్రవరి 2 : మండల కేంద్రంతోపాటు మాచర్లలో ఉపాధి పథకం ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజయ్‌కుమార్, ఏపీవో ప్రసాద్ తదితరులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వంద రోజుల పనిదినాలు పూర్తిచేసుకున్న కూలీలు, వన సేవకులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహులు, మహిళా కార్యదర్శి లావణ్య, హెచ్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న వనపర్తి కలెక్టర్

లక్ష్య సాధనలో విశ్రమించొద్దు

- కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 2 : జాతీయ ఉపాధి హామీ ఆవిర్భావ వేడుకలను కలెక్టరేట్‌లో నిర్వహించగా కలెక్టర్ సంతోష్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధి పథకంలో ఎక్కువ రోజులు పనిదినాలు పూర్తి చేసిన గద్వాల మండలానికి కూలీలను సన్మానించారు. సిబ్బంది సహకారంతో ఉపాధి పథకం యొక్క లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తామని డీఆర్డీవో ఉమాదేవి అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జెడ్పీ సీఈవో కాంతమ్మ, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీపీవో శ్యాం, ఏవో సిద్ధయ్య పాల్గొన్నారు.

4న గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష

మదనాపురం, ఫిబ్రవరి 2 : సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలల్లో 2024-25 మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 4వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు మదనాపురం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాల ప్రాన్సిపాల్ జీఎస్. రవీందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని, విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

గద్వాల మండలంలో..

గద్వాలటౌన్, ఫిబ్రవరి 2: తెలంగాణ సాంఘిక గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరేందుకు సీవోఈ పరీక్ష ఈ నెల 4న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి రఘు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో పొందాలని సూచించారు.

12న జిల్లా స్థాయి పోటీలు

గద్వాల టౌన్, ఫిబ్రవరి 2 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 12న విద్యార్థులకు డ్రాయింగ్, కవిత్వం, సంగీత, ఉపన్యాస జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో ఇందిర శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో నిర్వహిస్తామన్నారు. అలాగే 7న జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థు లు 28న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

రాజోళి, ఫిబ్రవరి 2 : మండలంలోని పెద్దతాండ్రపాడు, చింతల క్యాంపు, ముండ్లదిన్నె గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను సీడీపీవో సుజాత శుక్రవారం పరిశీలించారు. సెంటర్లలో చిన్నపిల్లల బరువు, పోషకాహార పదార్థాల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సింగిల్ విండోలు ఆర్థికంగా బలోపేతం కావాలి

అయిజ, ఫిబ్రవరి 2 : సింగిల్ విండోలు ప్రజలు, రైతుల అవసరాలకనుగుణంగా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీసీసీబీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అభయ్‌కుమార్ అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 37లక్షల ఆదాయం సాధించిన అయిజ సింగిల్‌విండో 2022-23లో రూ. 53లక్షల ఆదాయాన్ని పొందిందన్నారు. అంతకుముందు క్రిమిసంహార మందుల దుకాణం, ఫర్టిలైజర్ గోదాములను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డీసీసీబీ గద్వాల సూపర్‌వైజర్ రవికుమార్, సీఈవో మల్లేశ్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

- ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 2 : జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణ,ప్రాపర్టీ నేరాల చేదనకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ రితి రాజ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. భద్రతా నిఘా కోసం గతంలో జిల్లా కేంద్రంలో 170 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా అందులో 102 కెమెరాలు పని చేయకపోవడంతో వాటిని పునరుద్ధరించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 547 సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

‘భారత్‌మాల’ పనుల పరిశీలన

అయిజ రూరల్ ,ఫిబ్రవరి 2 : మండలంలోని తూంకుంట, జడదొడ్డి, గుడిదొడ్డి, పర్దిపురం గ్రామాల ప్రజలు భారత్‌మాల రహదారిపై అండర్‌పాస్‌ను ఏర్పాటు చేయాలని ఇటీవల కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ భారత్‌మాల రహదారిని పరిశీలించాలని అయిజ తాసీల్దార్ షాహిదాబేగంను ఆదేశించారు. దీంతో ఆమె శుక్రవారం భారత్‌మాల రహదారిలో అండర్‌పాస్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశానికి వెళ్లి రైతులతో మాట్లాడారు. రహదారి మూసుకపోవడంతో పై గ్రామాలకు రాకపోకలు స్తంభించడమే కాకుండా వ్యవసాయ పనులకు కూడా ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు తాసీల్దార్‌కు విన్నవించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తాసీల్దార్ తెలిపారు. ఆమె వెంట ఆర్‌ఐ దుర్గాసింగ్, రైతులు ఉన్నారు.

ఆత్మకూరు సీఐగా శివకుమార్

ఆత్మకూరు, ఫిబ్రవరి 2: ఆత్మకూరు సీఐగా టి. శివకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న సీఐ కే.ఎస్. రత్నం కొత్తకోటకు బదిలీ కాగా గద్వాల జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరోలో విధులు నిర్వర్తిస్తున్న శివకుమార్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

వ్యక్తికి రిమాండ్

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 2 : వ్యభిచారం నిర్వహిస్తూ పట్టుబడిన వ్యక్తిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన కథనం మేరకు గట్టు మండలం మల్లాపూర్ తండాకు చెందిన వీరేశ్ నాయక్ జిల్లా కేంద్రంలో ఓ కాలనీలో రెండు రోజుల కిందట ఇల్లు అద్దెకు తీసుకొని గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. విషయం పసిగట్టిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వ్యభిచారం గృహంపై దాడులు నిర్వహించి ఇద్దరు మహిళలను అదుపులో తీసుకోగా వీరేశ్ నాయక్ పరారయ్యాడు. శుక్రవారం వీరేశ్ నాయక్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా జడ్జి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

జొన్నపంట దగ్ధం

రాజోళి, ఫిబ్రవరి 2 : మండలంలోని పెద్దధన్వాడ గ్రామం శివారులోని పొలంలో విద్యుదాఘాతంతో జొన్నపంట దగ్ధమైన ఘటన చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన బోయ శ్రీనుకు చెందిన ఎకరన్నర పొలంలో జొన్నపంట సాగుచేశాడు. బోర్‌మోటరు కోసం లాగిన విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో పంట దగ్ధమైనట్లు ఆర్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. రైతుకు లక్షరూపాయల దాకా నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

నిధులు వెనక్కి పంపొద్దు

కొత్తకోట, ఫిబ్రవరి 2: కేసీఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మైనార్టీ సంక్షేమం కోసం అనేక నిధులు తెచ్చారని వాటిని వెనక్కి పంపకుండా పనులు పూర్తి చేయించాలంటూ శుక్రవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి కౌన్సిలర్ ఖాజామైనుద్దీన్, కోఆప్షన్ సభ్యుడు వసీంఖాన్ వినతి పత్రం అందజేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గట్టు, ఫిబ్రవరి 2 : పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ విజయ్‌కుమార్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో ఆయన పదో తరగతి విద్యార్థులతో శుక్రవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతిలో పది జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5,016 నగదు అందజేసి సన్మానిస్తామని ఎంపీపీ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు రామునాయుడు ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఓబులేశ్, ఎస్ఎంసీ మాజీ చైర్‌పర్సన్ నీలమ్మ, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు అంగడి బస్వరాజు, మాజీ సర్పంచ్ నల్లన్నగౌడ్, నాయకులు లక్ష్మన్న, భీంరెడ్డి, కృష్ణ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకుఎగ్జామ్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలం

మదనాపురం, ఫిబ్రవరి 2 : పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీఎస్సీ విద్యార్థులు సూచించారు. గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమంలో భాగంగా వారు శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో హెల్త్ క్యాంప్, డైట్ కౌన్సెలింగ్, కుటుంబ కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గ్రామస్తులకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినులు సమీక్ష, అనుపమ, సుమ, లాస్య, అఖిల, మౌలిక, శృతి, సమీన పాల్గొన్నారు.

పంచాయతీలకు ప్రత్యేకాధికారుల నియామకం

అయిజ, ఫిబ్రవరి 2 : సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో శుక్రవారం నుంచి పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ కలెక్టర్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. మేడికొండకు జిల్లా మత్స్యశాఖ ఏడీ షకీలాబాను, బింగిదొడ్డి, ఎక్లాస్‌పూర్ గ్రామాలకు తాసీల్దార్ సాహెదా బేగం, రాజాపురం, సంకాపురం, ఉత్తనూర్‌కు ఎంపీడీవో సాయిప్రకాశ్, చిన్నతాండ్రపాడు, కేశవరం, వేణిసోంపురం గ్రామాలకు ఎంపీవో నర్సింహారెడ్డి, జడదొడ్డి, కుర్వపల్లి, యాపదిన్నె గ్రామాలకు ఏవో శంకర్‌లాల్, కుటుకనూర్, సింధనూర్, టీటీదొడ్డిలకు పీఆర్ ఏఈ లక్ష్మన్న, బైనపల్లి, భూంపురం, కొత్తపల్లి, మూగోనిపల్లి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జాకీర్, కిష్టాపూర్, ఉప్పలక్యాంపు, వెంకటాపూర్‌కు పశువైద్యాధికారి స్వరూపారాణి, ఈడిగోనిపల్లి, గుడుదొడ్డి, ఉప్పల గ్రామాలకు డీటీ విమోచన్, తూంకుంట, పులికల్, నౌరోజీ క్యాంపులకు పీఆర్ ఏఈ లక్ష్మీనారాయణరెడ్డిని నియమించినట్లు ఎంపీడీవో తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

మల్దకల్, ఫిబ్రవరి 2 : మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు. ఎల్కూర్ పంచాయతీ అధికారిగా డీఎల్‌పీవో వెంకట్‌రెడ్డి, మల్దకల్, నీలిపల్లి, చర్లగార్లపాడుకు తాసీల్దార్ హరికృష్ణ, కుర్తిరావుల చెర్వు,తాటికుంట, శేషంపల్లికి ఎంపీడీవో కృష్ణయ్య, పాల్వాయి, నేతువానిపల్లి, ఉల్గెపల్లికి ఎంపీవో ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మద్దెలబండ, పెద్దతండా, పెద్దొడికి ఏవో రాజశేఖర్, మల్లెందొడ్డి, విఠలాపురం, నాగర్‌దొడ్డికి ఇరిగేషన్ అధికారి నవీన్, బిజ్వారం, మేకలసోంపల్లి, దాసరిపల్లి గ్రామాలకు సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్‌రెడ్డి, అమరవాయి, సద్దలోనిపల్లి, మంగంపేటకు డీటీ సురేశ్, అడవిరావుల చెర్వు, పెద్దపల్లి, పావనంపల్లి గ్రామాలకు సీడీపీవో కమలాదేవి ప్రత్యేకాధికారిగా నియమితులయ్యారు.

అలంపూర్ మండలంలో ..

అలంపూర్, ఫిబ్రవరి 2 : మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలకు గానూ ఐదుగురు ప్రత్యేకాధికారులు నియమించినట్లు ఎంపీఈవో చంద్రకళ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. లింగనవాయి, భీమవరం, కోనేరు గ్రామాలకు ఎంపీఈవో చంద్రకళ, సింగవరం 1,2, ర్యాలంపాడు గ్రామాలకు తాసీల్దార్ మంజుల, కాశీపురం, బైరంపల్లి, గుందిమల్ల గ్రామాలకు డీటీ శివకుమార్, క్యాతూర్, ఊట్కూరు గ్రామాలకు ఏవో అనిత, బుక్కాపురం, సుల్తానాపురం, జిల్లెలపాడు గ్రామాలకు ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ రాజశేఖర్‌ను జిల్లా అధికారులు నియమించారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, ఫిబ్రవరి 2: మండలంలోని కొంకల, కోయిలదిన్నె గ్రామాల్లో ఎంపీడీవో రవీంద్ర, జూలెకల్, తనగలలో తాసీల్దార్ జ్యోతి, బుడమొర్సు, రామాపురం, వెంకట్రామనగర్ గ్రామాల్లో ఎంపీవో తిరుపతన్న, జక్కిరెడ్డిపల్లె, తిమ్మాజిపల్లె గ్రామాల్లో ఏఈ తేజవర్ధన్ బాధ్యతలు చేపట్టారు.

ఇటిక్యాల మండలంలో ..

ఇటిక్యాల, ఫిబ్రవరి 2 : ఉమ్మడి ఇటిక్యాల మండలంలో ఏడుగురు గెజిటెడ్ అధికారులకు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు అప్పగించారు. తాసీల్దార్ నరేందర్‌కు మునుగాల, నక్కలపల్లె, శివనంపల్లె జీపీలు, అలాగే ఎంపీడీవో రాఘవాకు బట్లదిన్నె, వేముల, ఎర్రవల్లి, ఇరిగేషన్ ఈఈ విజయ్ కుమార్‌కు ఇటిక్యాల, ఎంపీవో భాస్కర్‌కు కొండేర్, కోదండాపూర్, పుటాన్‌దొడ్డి, తాసీల్దార్ నందినికి జింకలపల్లె, తిమ్మాపూర్, విద్యాధికారి రాజుకు ధర్మవరం, వల్లూర్, ఏవో ఆయూబ్‌కు బుడ్డారెడ్డిపల్లె, చాగాపురం, శెనిగపల్లె, షాబాదా గ్రామాలు, పంచాయతీ రాజ్ ఏఈ పాండురంగారావుకు బొచ్చువీరాపురం, సాసనూల్, షేక్‌పల్లె, ఆర్.గార్లపాడ్ జీపీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీసాగర్‌కు గోపల్‌దిన్నె, ఎంఆర్‌చెరువు, పెద్దదిన్నె గ్రామాలు, ఏఈ రమేశ్‌కు సాతర్ల, ఉదండాపూర్, వావిలాల జీపీల బాధ్యతలు చేపట్టారు.

పెబ్బే రు మండలంలో..

పెబ్బేరు, ఫిబ్రవరి 2: మండలంలోని గ్రామ పంచాయతీలకు నియమితులైన ప్రత్యేకాధికారులు శుక్రవారం ఆయా గ్రామాల్లో బాధ్యతలు స్వీకరించారు. రామమ్మపేట, రాంపురం గ్రామాలకు గ్రిడ్ ఏఈ మహేశ్వరి, గుమ్మడం తండా, యాపర్లకు ఇరిగేషన్ ఏఈ కిశోర్, కంచిరావుపల్లి, కంచిరావుపల్లి తండాకు పంచాయతీరాజ్ ఏఈ రమేశ్‌నాయుడు, గుమ్మడం, తిప్పాయిపల్లికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవన్న, బూడిదపాడు, ఈర్లదిన్నెకు సీడీపీవో లక్ష్మమ్మ, జనుంపల్లి, పెంచికలపాడుకు డిప్యూటీ తాసీల్దార్ లక్ష్మీకాంత్, కొత్తసూగూరు, సూగూరుకు ఎంఏఓ చంద్రమౌళి, బున్యాదిపురం, రంగాపురంకు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, శాఖాపురం, తోమాలపల్లెకు ఎంపీవో రోజా, అయ్యవారిపల్లి, పాతపల్లి గ్రామాలకు తాసీల్దారు లక్ష్మి ప్రత్యేకాధికారులుగా నియమితులయ్యారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, ఫిబ్రవరి 2: మండలంలోని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని దగడపల్లి, మియాపూర్, వెలగొండ, బెక్కెంకు ప్రత్యేక అధికారిగా పంచాయతీరాజ్ శాఖ ఏఈ మెహర్ తేజ, గూడెం, లక్ష్మీపల్లి, వెల్టూరుకు డిప్యూటీ తాసీల్దార్ శ్రీనివాస్, చెల్లెపాడు, అయ్యవారిపల్లి, కాలూరుకు ఎంపీడీవో రవినారాయణ, అమ్మాయిపల్లి, చిన్నమారు, గడ్డబస్వాపూర్, చిన్నంబావి ఎంపీవో రామస్వామి, కొప్పునూరు, పెద్దమారురు , పెద్దదగడ గ్రామాలకు తాసీల్దార్ ఎం.డీ ఇక్బాల్ ప్రత్యేకాధికారులుగా నియమితు లయ్యారు.

గట్టు మండలంలో..

గట్టు, ఫిబ్రవరి 2 : గట్టు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారిగా డీటీ నదీం, ఆలూరు, తుమ్మలచెర్వు, బస్వాపురానికి తాసీల్దార్ ధనుంజయ, గొర్లఖాన్‌దొడ్డి, తప్పెట్లమొర్సు, తారాపురానికి ఏంఎవో హనుమంతురెడ్డి, మాచర్ల, సల్కాపురం, ఎల్లందొడ్డికి ఎంఈవో కొండారెడ్డి, ఆరగిద్ద, పెంచికలపాడు, గంగిమాన్‌దొడ్డికి డీటీ రవికుమార్, చాగదోణ, అంతంపల్లి, చిన్నోనిపల్లి, మల్లంపల్లికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణయ్య, లింగాపురం, వాయిల్‌కుంటతండా, రాయాపురానికి ఎంపీవో మహేశ్, బలిగెర, ముచ్చోనిపల్లి, తుమ్మలపల్లికి వీఏఎస్ శంకరయ్య, బోయలగూడెం, చమన్‌ఖాన్‌దొడ్డి, మిట్టదొడ్డికి సీహెచ్‌వో హుస్సేన్ నియమితులయ్యారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, ఫిబ్రవరి 2: మండలంలోని చింతకుంట, దొండాయిపల్లి, మల్లాయిపల్లి గ్రామాలకు స్పెషలాఫీసర్‌గా పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్, మండలకేంద్రంతోపాటు కదిరెపాడు, మాధవరావుపల్లి, శాగాపూర్‌లకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీకుమార్, చిక్కెపల్లి, శాగాపూర్‌తండా, తెల్లరాళ్లపల్లి తండాలకు ఏఈ విద్యాసాగర్‌రెడ్డి, అన్నారం, దవాజీపల్లి, వెంగళాయిపల్లికి మండల పశువైద్యుడు శ్యాం, బహుదూర్‌గూడెం, బండపల్లి, జమ్మాపూర్ గ్రామాలకు మండల వ్యవసాయాధికారి ఎండి.సాజీద్ రెహమాన్, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, నిజాంబాద్ గ్రామాలకు ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, అన్నారం తండా, గోప్లాపూర్, కిష్టాపూర్ తండా, రేమద్దుల గ్రామాలకు ఎంపీడీవో రఘురాములు, దావూద్‌ఖాన్‌పల్లి, కొత్తపేట, మాందాపూర్, రాయనిపల్లి ప్రత్యేకాధికారిగా తాసీల్దార్ అశోక్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు.